...సింది. ఇంతకూ ఈపాడుచదువులు ఇల్లాంటిదుర్బుద్ధులన్నీ పుట్టిస్తున్నాయి. నాకూతురుపోయాక రేణుకనే నాబిడ్డగా పెంచుకొంటూ, ఈపద...రేళ్ళూ పెంచుకొన్నాను. ఈవృద్ధాప్యంలో దానిమూలంగా నాము...గమస్తుందేమోనని అనుకున్నాను.

చెల్లా— అదివెళ్ళిపోయేముందు దానికటువంటిబుద్ధి ఉందనినీకు తెలుసా?

సపీ— తెలియదు. అదినాతో చెప్పిందా ఏమి నానా? నాలుగురోజుల...ని జరుగుతుందనగా ఒకనాడు రేణుక నాతో 'తాతయ్యా! నాస్నేహి...లయిన అనసూయభర్త ఈఊరునుంచి బదిలీ అయిందట. ఆమె...తో నన్నుకూడా రమ్మంటూంది కొన్నాళ్ళపాటు...నాకికీ, అని చెప్పింది. ...యదు నన్ను విడిచిపెట్టి నువ్వు వెళ్ళిపోతే నేను బ్రతకగలనమ్మా! అదీగాకుండా, పదిహేనేళ్ళ సిందూరపూర్వపంలో వున్నపిల్లవు అలాగూ యీ...రు తిరుగుతే బాగుండదు, అని, నేనన్నాను. అప్పటికి ఊరుకొంది ఏ...గా అనుకుంటాం, మరినాలుగురోజులు పోయాక ఈపనిచేసింది.

చెల్లా- ఇప్పుడది ఎక్కడుందో-ఏమిటో ఏమైనా తెలుసా అన్నయ్యా!

సపీ—అన్నీ మాట్లాడుకోవచ్చునులే చెల్లెమ్మా! లోపలకురా కూర్చుందాము. బండిలోని సామానులు లోపల చేరవేయించు.

చెల్లెమ్మా సపీసపంక్తి దూ యింట్లోకివెళ్ళి కూర్చుంటారు. బండీవాడు సామానును తెచ్చి, యింట్లో చేర్చాడు. చెల్లెమ్మ అతనికీయవలసిన కిరాయినియిచ్చి పంపేస్తుంది,

సపీ దాహంగాని-కాఫీగాని-ఏమైనా తెప్పించమన్నావా చెల్లెమ్మా

చెల్లా-ఏమీ అక్కరలేదురా అన్నయ్యా! అంతా ...కంట్రక్షన్... మార్గంలో పుచ్చుకొచ్చాను. ఏతే ఏమంటావూ? క్షేమంగానేవుందా ...అక, ఇప్పుడెక్కడ ఉంటావూ? క్షేమంగానేవుందా? అసంగతి వినేవరకు నాహృదయం ఉండబట్టడంలేదురా! ఎంత తెలివితక్కువపని చేసిందీ? ...

సపీ—ఇదిగో ఈవూటనే దానిదగ్గరనుంచి ఉత్తరమొచ్చింది చెల్లమ్మా! ఈఉత్తరమొచ్చేవరకూ నాప్రాణాలు ప్రాణాలలో లేవు.

ముప్పాతిక కలకత్తాలోనే వుంది.

చెల్లా— ఏదిరా! ఉత్తరం ఇలాఇయ్యి చదువుతాను.

నవీనుడు జేబులోవున్న ఉత్తరాన్నితీసి, చెల్లెల్నిచేతికిచ్చాడు.

నవీ— పయికి చదవ్వే— నేనుకూడా వింటాను వదిన్.

చెల్లె— చాలా పెద్దఉత్తరమునే వ్రాసిందే అని ఆమె చదువుతుం డగా, అతను చుట్టముకాల్చి వింటూవుంటాడు

చెల్లె—(ఉత్తరము నువిప్పి చదువుతుంది)

“మహారాజశ్రీ నవీనచంద్ర తాతయ్యగారికి రేణుక అనేకనమస్కా రాలుచేసి వ్రాసేది—

నేను మీరు చెప్పినట్లుగా వినకుండా యింత కఠినంగా ప్రవర్తించి నందుకు మీరు నన్ను అనేకవిధాల నిందిస్తూవుంటారు. ఆసంగతి నాకు తెలు సు. అందుకు మీకు నాయందుండే అపరిమితమయిన ప్రేమయే కారణ మనికూడా నాకు తెలుసును. ఐతే, నేను ఇలా మీతో చెప్పకుండా వచ్చి య్యవలసినగల కారణం మీకుకూడా తెలిసినదేగాని తెలియనిదిలేదు’

చెల్లె—(ఏదేమిటి అన్నయ్యా! ఆమె వెళ్ళిపోవలసినగల కార ణం మీకు తెలుసునని వ్రాస్తూందే అదేమిటి

నవీనుడు దీర్ఘ నిశ్వాసమువిడిచి అభిమానము తెలిసినట్టుగలనూ! నా కు తెలిసినంతవరకూ ఈవిషయాన్ని నీకుకూడా చెబుతాను వినుచెల్లెమ్మా. రేణుకతో మొదటినుంచీ చనువుగావుంటే, అరవింద ఈర్ష్యచేస్తుంది. ఆమె కూ రేణుకకూ ప్రాణస్నేహమన్న విషయం నిజం. అరవింద రేణుకను ఎంతోకూడా అధికంగానే ప్రేమిస్తుంది ఒక్క క్షణం రేణుక కళ్ళకుకనబ డకపోతే అరవిందకు ప్రాణంపోయినట్లుగా వుంటుంది. వాళ్ళిద్దరుకూ అటువంటి గాఢమయిన స్నేహమున్నమాట నాకుబాగా తెలుసును. అర వింద కు ఎవరూలేరు ఆమె చిన్నటిసరకూ ఒకమేనమామగారింట్లో పనిచేస్తూ ఉపాయాల మీద పనిచేస్తూవుండేది ఇరవైయేళ్ళ వయసువు. రేణుకలాగునే చాలా అందంగా వుంటుంది అప్పుడప్పుడు మాయింటిలో

గాని ఆమె పక్క జేరదు. అయితే తాతయ్యా! అని నోరారా పిలుచు కోడానికి నాకిక్కడ వీలులేకుండా వుండిగాని, దానికిమించిన లోపం ఏమి లేదు. నేను అరవిందతో యిక్కడకు రావడంవల్ల నాకనేకములయిన లోకానుభవాలు కలుగుతున్నాయి. లోకంలో ప్రవేశిస్తేగాని జీవితంలో కావలసింది లోకానుభవమేనని నువ్వుకూడా చెబుతుండేవాడివి. నేనిప్పుడాటు వంటి లోకానుభవాన్ని పూర్తిగా సంపాదిస్తూ వున్నాను! నేనిప్పుడిక్కడకు రావడానికికూడా ముఖ్యమయిన కారణాలలో యిదిఒకటి. కొంతకాలం దేశ తిరగడంవల్ల వచ్చిన లోకానుభవం కూపస్థ మండూకంలాగున. నాలుగుగోడలమధ్యనూ కూర్చుని పుస్తకాలు చదివినందువల్ల వస్తుందా? తాతయ్యా! నువ్వు నావివాహాన్నిగురించి పొందుతూన్న తాపత్రయమును నేను చూడలేకపోయినాను. చిన్ననాటినుంచీ యిప్పటివరకు నన్ను నేక కష్టనిష్ఠురాలకోర్చి పెంచి పెద్దదానిని చేశావు. ఇక నామూలంగానీను శ్రమ నీయడానికి నాకిష్టంలేకపోయింది. నాఅదృష్టాన్ని నేనే చూసుకోవడానికి నిశ్చయించుకొని యిలావచ్చేశాను.

అరవింద తనతో రమ్మంటున్నది. ఆమెతో వెళ్ళడానికి నేనుకూడా ఉత్సాహం పడుతున్నాననీ మొదట నేను మీతో చెప్పి, ఒప్పించాలని ఎంతగానయినా ప్రయత్నించాను. కాని మీరు నాప్రయత్నానికి ఒప్పుకోన్నారుగారు. ఏమయినాసరే అరవిందతో కొంతకాలం కలసి త్రోవలో వుండడానికి నేను నిశ్చయం చేసుకొన్నాను.

అందువల్ల, ఒకనాడు మీరు నిద్రపోయే సమయంలో నాబట్టలు పుస్తకాల నన్నింటినీ సూటుకేసులో సర్దుకొని ఒక ఉత్తరాన్నికూడా నీకోసంరాసి, మంచంపై పరుపుమీదపెట్టి అరవిందతో యిలా వచ్చేశాను. ఇంతకు మీరు అరవిందనుగాని, నన్నుగాని యేమీ అనకండి."

చెల్లా— (ఉత్తరమును చదువుటమాని) ఇంకేముంది అన్నయ్యా నీకుమీద మనసుంచేవాళ్ళెవ్వరూ కొనక్కరలేదు. అది కలసినట్లాలోనే, అరవిందలాగున ఏ సన్యాసిన్నయ్యా వివాహంచేసుకొని అక్కడనే వుండి

అర—నువ్వు రాసిన ఉత్తరం అతనికీపాటికి అందేవుంటుంది.

రేణు—ఇన్నాళ్ళెందుకూ? నిన్నటికే అందివుంటుంది.

అర-ఔను. నువ్వు ఉత్తరం రాసి ఈవేళకు నాలుగురోజు లయిందిగా.

రేణు—నాఉత్తరం చూసి తాతయ్య ఏమిటా అనుకొంటున్నాం టాడో! ఆయన్ని విడచి యిలా చెప్పకుండా వచ్చేసినందుకు నామీద యెక్కువగా ఆగ్రహపడుతూ వుంటాడు.

అర—తిరిగి నీకు సమాధానమన్నా వ్రాస్తాడో రాయడో!

రేణు—రాస్తాడన్న నమ్మకం నాకంతగా లేదు.

అర-మరామింకో రెండురోజులు. అప్పటికీనూ మా తాతయ్య దగ్గరనుంచి ఉత్తరం రాకపోయినట్లయితే అప్పుడు నేను వ్రాస్తా నాయనకు.

రేణు—ఏమని వ్రాస్తావు?

అర—నిన్ను నేనే తీసుకొచ్చానని ఇలా చెప్పకుండా వచ్చెయ్యడంలో నీనేరమేమీ లేదని—నీకేలోటూ రాకుండా నేను జాగ్రత్తగా చూస్తూవుంటానని—నాతప్పును క్షమించి వెంటనే ఉత్తరం రాయవలసిందని రాస్తాను మీతాతయ్యకు.

రేణు—నేనంటే నీకెంతప్రేమ అరుణా! మా తాతయ్యకు నేనంటే ఎంతప్రేమో-నీకూడా నామీద అంతప్రేమా వుంది. నేనంటే నీకెందుకింత వాత్సల్యం?

అర—నువ్వెరగ్గ అడుగుతున్నావు?

రేణు—నిన్నే.

అర-ఆవిషయం నాకూ తెలియదు రేణుకా! తల్లిదండ్రులు తోబుట్టువులు లేని నాకు చదువుకొనే రోజులనుంచీకూడా నువ్వేనాకు ఆత్మబంధువురాలన్నా-ప్రాణస్నేహితురాలన్నాకూడా అయినావు

రేణు—మనల నిద్దరనూ చూసినవాళ్ళందరూ అప్పచెల్లెళ్ళేమో ననుకుంటూ వుంటారు.

అర—అది ఎరగనివాళ్ళకు రేణుకా! మనం తోబుట్టినవాళ్ళకంటె

డంవల్ల, దురదృష్టవశాత్తు అప్పుడొచ్చిన ఆయనగార్ని ఉద్యో[illegible] గిరించాను నా ఒక్కపొట్ట కొంతకాలాని కాల్చుకునే పది హే[illegible] యల జీతము-పూర్తిగా సరిపోయేది అంతవరకూ నాకు వివాహం చేసుకొనేతలంపే లేకపోయింది. ఎల్లకాలమూ అలాగే స్వతంత్రంగా బ్రతుకుదా మనుకొంటుండేదాన్ని. యిట్లా వుండగా.—

ఒకనాడు నేను మిషనరీల దగ్గర పని ముగించుకొని, ఇంటికి వచ్చేస్తూవుండగా, నా వెనుకనుంచి ఒక మోటారుకారు పరుగెత్తి పోయినది. ఆకారులో బెంజి కూర్చునివున్నాడు. అప్పటికి అతనెవరో-ఏప్రాంతో నా కేమీ తెలియదు. ప్రొద్దున్న లేచింది మొదలుకొని సాయంకాలంవరకూ మనకళ్ళకు కొన్నవందల కార్లు కనిపిస్తాయి. వాటినిగురించి తెలుసుకోవడానికిగాని అవి ఎవరికిచెందినవిగాని తెలుసుకోడానికి మనకేమి అవసరం ఒక్కొక్కప్పుడు దానివైపు చూడనయినా చూడకుండా మనమార్గాన మనం పోతూవుంటాము. అల్లాగే నేనూ ఆనాడుకూడా తలవొంచుకొని నా మార్గాన నేనుపోతున్నాను. ఆ కారు అప్పుడు నాకు మరీదగ్గరనుంచి పోవడమువల్ల, అప్రయత్నంగా, ఏమిటోనని చూడాలనే, ఆకారులో కూర్చున్న బెంజివైపు ఒక్క మారు చూశాను. కారు నాముందునుంచే దాటి పోయింది నేను తిరిగి నామార్గాన పోయినాను. అప్పుడు నాకు అతనెవరు యింకేమీ తెలియదు. ఆమర్నాడు నేను మిషనరీల దగ్గరికి వెళ్ళేటప్పటికి ఆకారు వాళ్ళకెదురుగా నిలపెట్టబడివుంది. అప్పుడుకూడా ఆకారులో బెంజియేవున్నాడు. ఎందుకనుకుంటున్నాడో. ఆవిషయం నాకెందుకని నేను మామూలుగా మిషనువెక్కి కూర్చుని, అంతక్రితం సగంవరకూ కుట్టి వుంచిన జాకెట్లను పూర్తి చేస్తున్నాను. మధ్యమధ్య నేనెందుకో అప్రయత్నంగా ఆకారున్నవయిపు చూశాను. నేను చూసినప్పుడల్లా, ఆకారులో కూర్చునివున్న బెంజి నాముఖంవయిపే చూస్తున్నట్లుగా నేను గ్రహించుకొన్నాను. అతడు నన్నెప్పుడయినా యెరుగునా-లేక నాతో అతనికేమయినా పరిచయముందా? ఏమీలేకపోతే నన్నంత పట్టిపట్టి చూస్తా

ఎందుకా అని నాలోనేను చాలాసార్లు తర్కించుకొన్నాను. కాని నాకె టువంటి ఆలోచనా తట్టలేదు. అత నెవరయితే మనకేం? అతని ఆలోచ న మనకెందుకు? అని నాలో అనుకొని మామూలుగా పనిచేసుకొంటున్నా ను.ఇంతలో లోపలగుడ్డలుకత్తిరించుకొంటున్న పెద్దమేస్త్రీ నాదగ్గరకువచ్చి

"అమ్మా! ఈవేళ జరూరుగా అందీయవలసిన కొన్ని అర్జంటు పనులున్నాయి. హోటలునుంచి కేరేజి యిక్కడకే తెప్పిస్తే మీ ఇంటికి వెళ్ళకుండా పనిచేయడానికి వీలుగా వుంటుందా?" అని ప్రార్ధేయపూర్వ కంగా అడుగుతే నేనతనిమాట కెదురుచెప్పలేక పోయినాను. అతని దే ర్పాటుప్రకారం చేయడానికి నేనంగీకరించడం చూసి సంతోషించి అ క్కడనుంచి వెళ్ళిపోయినాడు. నువ్వ నామిషనుకొట్టు దగ్గర కన్పడవప్పుడు వస్తుండేదానివి. మేస్త్రీని చూసేవుటావు. అతను పయికి చూశావా ఎంత దుర్మార్గుడిలా కనుపిస్తాడో?—

రేణు—అవును నేనతన్ని చాలాసార్లు చూశాను. కసాయివాడి లావుంటాడు ఎక్కడా దయా దాక్షిణ్యాలు లేనటువంటి కర్కోటకపు మనిషిలా కనుపిస్తాడు.

అర-అవును? అతనివంటి యోగ్యుడూ-దయాగుణం గలవాడు-మ ర్యాదగలవాడు నేనింతకు మునుపెక్కడా చూసివుండలేదు. నేను తనకింద పనిచేసే మనిషిని అనే అభిప్రాయంతో అతనెప్పుడూ మాట్లాడేవాడుకా దు తన స్వంతకూతురుతో ఏవిధంగా మాట్లాడుతాడో, అతను నాతో కూడా ఎప్పుడూ అదే విధంగా ఎంతో మర్యాదగా మాట్లాడుతుండేవాడు.

రేణు—సరే ఆకారులో కూర్చున్న ఆ అగామీనిగురించి తర్వాత యేమిజరిగిందో చెప్పు.

అర—ఆ ఉదయం మొదలుకొని సాయంకాలంవరకూ ఆకారు అక్కడ నేనిలబడివుంది. అందో మనిషికూడా అలాగేకూర్చొని వున్నాడు అతనిచేష్టలేమీ నాకర్థంకాలేదు భోజనానికి వెళ్ళలేదు సరిగదా కాఫీక యినా అతను కారుదిగి వెళ్ళలేదు. అతనెవరిరాకకోసమో అక్కడవేచి

"అలా వుండమన్నా దెవరు?" అని నేను తిరిగి ధైర్యంగా అడుగుతే-

"నీముఖంలో వున్న పరిబలకోక్తి ఏదో నన్నాకర్షించి మరింది. నీలో వున్న అందానికి నేను దాసుణ్ణయిపోయాను నీతో మాట్లాడి. నీఉద్దేశము తెలుసుకోనేవరకూ నేను గొంతుకలో మంచినీళ్ళయినా పోసుకోదల్చుకోలేదు. అందువల్లనే కళ్ళెంతగా లోతుకు దించుకొనిపోయినాయో చూడు—మాట ఎంత తడబడుతూందో విను. ముఖమెంత వాడిపోయిందో తెలుసును- ఆ జాలిలేదా?" అని అతను అంటూ వుంటే నేను అతనికళ్ళ వంక చూశాను. అతను చెప్పినట్లే ఏమీ అబద్ధంలేదు అతనికళ్ళు లోతుకు దిగిపోయినట్లు-ముఖం వాడిపోయినట్లు- మాట తడబడుతూ వున్నట్లు నిజమే అప్పుడతన్ని చూసిన నాకు మనసు కరిగింది. జాలేసింది. అప్పుడే గాదుగదా అతనిని చెప్పినట్లు నామూలంగా ఒకప్రాణి హింసను పొందటమును చూసి భరించలేక గుణానాది.

"నాతో మాట్లాడవలసిన అంతటి ముఖ్యమైన పని మీకేముంది?" అని నేనడిగాను

"ఉంది-" అని అతను తిరిగి సమాధానం చెప్పాడు.

"ఏమిటో చెప్పండి-" అని నేను

"మీయిల్లెక్కడ?" అతను.

"ఒక మైలుదూరంలో వుంది" నేను

"ఇంటిదగ్గర స్థిమితంగా మాట్లాడాలని నావుద్దేశం-" అతను

"నేను ముందునడుస్తాను మీరు తరువాత వస్తారా?" నేను.

"అలా యెందుకూ? కారు వెనకసీటులో కూర్చుంటే ఐదునిమిషాల్లో మాయిల్లు చేరుకోవచ్చునుగా!" అతను.

నేనోసారి నాలుగువయిపులా చూశాను. ఎరిగివున్న వాళ్ళవరూ అప్పుడామార్గాన నడవకపోవడంవల్ల, నేను వెంటనే కారులోఎక్కి కూర్చున్నాను. అతడు స్టార్టుచేసి కారును నడుపుతున్నాడు మార్గములో యిద్దరమూ కూడా మాట్లాడలేదు. అతనెవరు? నాతో మాట్లాడడానికి

“ కాని—అని ఆ అహంసపాదుకూడా యెందుకూ? అతగాడికి
చ్చిన సంకరయేమిటి? నన్నడుగుతిలా వున్నాడు.” అని బెంగ అన్నాడు

“ మనయిద్దరకన్నకూ నువ్వడుగుతిలాగునే వున్నాడు కాని సేలుక

“ సేలుకకు నచ్చలేదా యేమిటి ఆగ్రాడు? ’

ఆమె అభిప్రాయం అలాగే తెలుస్తుంది. ’

‘ స్పష్టంగా అడుగూ! నచ్చకపోతే మరోసంబంధం చూదాము. అప్పో! ఆమెకు నచ్చిన సంబంధం మనకు మాత్రమెందుకూ? అతనిన్నిమాత్రం సేలుక ప్రాప్తిగా నచ్చింది. ఈమెనే చేసుకోవాలని అతనెక్కువగా ఉబలాట పడులాడ పడుతున్నాడు—

‘ చెప్పేమాటలనుబట్టి, అతను ఇష్టంలేనట్టుగా తోస్తుంది.

‘ ఈ అనుకోనపాలు-తోచపాలూ యెందుకూ? ఆమెను స్పష్టంగా అడగలేకపోయినావా? ”

‘ అడక్కే? ఎన్నిసార్లడిగీ’ గిగా ఆమె చెప్పకంటేను ఏం చెయ్యనూ?
‘ మీరాలు దరికూ నచ్చితే నాకూ నచ్చినట్లే’ అని ముఖావంగా అంటుంది.

‘ అలాగనయితే ఎల్లాగు ఆగకుండా? ఇదివరకే న్యవహారాల్లో సెలుగమాటనికితే యోగ్యాగు? ’

‘ మనం కష్టపడి చేసుకొచ్చిన సంబంధం నచ్చలేదంటే బాగుండదని అలా అంటున్నట్లుగా నాకు తోస్తూంటుంది!

‘ బాగానేవుంది. ఆమె యిప్పుడేక్కడుంది? ’

‘ దొడ్లో మొక్కలకు నీళ్ళు పోస్తున్నదల్లేవుంది. ’

“ ఇదేమిటీ? ఆమెచేత ఎందుకు పోయిస్తున్నావు మొక్కలకునీళ్ళు’

‘ ఏం చెయ్యమన్నారూ? ఎన్నివిధాల చెప్పినా వినకుండా పోస్తుంది. ఆమెకు మొక్కలకు నీళ్ళుపోయడమంటే చాలాసరదా?

‘ ఇలాపిలు. ఇందాకా పెళ్లికొడుకు వచ్చినప్పుడు అవానిలో గ చీకట్లుకొని మునుస్తానిని సేలుకనునేను సరిగా చూడనయినాలేను ”

‘ గట్టిచీర మనస్సులో మీరు సేలుకను చూశానంటు సరిగా

చేకూరింది- ఇదికష్టంలోని సుఖం. అని అంటూ బెనర్జి ఒడిలోనిబిడ్డ సహితంగా రేణుకను హృదయానికి హత్తుకొన్నాడు. క్షణమాత్రకాలం ఆమూడు ప్రాణాలూ నిర్మల శాంతిని పొందాయి అరవింద కొమరుక్కు సంవత్సర ప్రాయమొచ్చింది. తప్పటడుగు వేస్తున్నాడు. బెనర్జి, రేణుక లిద్దరూ ఆ పాపను 'అరవిందం' అనిపిలుస్తున్నారు అరవిందాన్ని ఒడిలోనిపెట్టుకొని, స్వర్గధామంలోనిఅరవిందసాక్షిగా, భగవత్సాన్నిధ్యాన్ని, 'మేమిద్దరమూ భార్యాభర్తలమై అరవిందఆజ్ఞను పాటిస్తాము.' అని చేసుకొన్న ప్రమాణ వాక్యాన్ని అరవిందా, బెనర్జీలిద్దరూ నడుపుతున్నారువారిఆశయానికి ఇంత ముయ్యగాని, చెల్లాయమ్మగాని ఎటువంటి అభ్యంతరాన్నీ చెప్పకపోగా వారి దాంపత్యాన్నీ కనులపండువుగా తిలకిస్తూ, సంఘముతో నిమిత్తమూ లేకుండా మసులుకొంటున్నారు స్టుడియోలోని ఒకఉద్యానవనంలో అరవింద యొక్క మరణానికిగుర్తు ఆమెయొక్క ఫొటోననుసరించి, పాలరాతితో ఒక శిలావిగ్రహం చెక్కబడింది. ప్రతిఆదివారం పెట్టుకొన్న నియమం ప్రకారం అరవిందయొక్క శిలాప్రతిమ దగ్గరకొచ్చారు గళ్ళచీర ముస్తాయి చేసున్న రేణుకను బిగియారకౌగలించుకొని అరవింద ఒకప్పుడు ముద్దాడింది. కాబట్టి ఆమెకు ప్రియమైన ఆగళ్ళచీరనే రేణుక ప్రతి ఆదివారం ధరిస్తూవుండేది.

ఆదివున్నమవెళ్ళిన ఆదివారం. రేణుక అరవిందకు ముదముగూర్చే గళ్ళ చీరనుగట్టుకొని, అరవిందాన్ని చంకబెట్టుకొని బెనర్జీ స్టుడియోకిబయలుదేరి వెళ్ళింది, అరవిందయొక్క శిలావిగ్రహానికి ఎదురుగా రేణుక, బిడ్డను ఒడిలో బెట్టుకొనికూర్చుంది. బెనర్జీ ప్రక్కగాకూర్చున్నాడు ఇద్దరూ నిమీలిత నేత్రాలతో చేతులుముకుళించి, అరవింద ఆత్మశాంతికి భగవంతుణ్ణి ప్రార్థిస్తూఉండగా ఆచేరువలో ఒకకోయిల జంట శ్రావ్యంగా పాడింది.

అరవిందము కట్టెదుటనిలచి, చిరునవ్వులొలికించే ముద్దుముఖంతో ఆనందమును గ్రుమ్మరిస్తున్నట్లుగా ఆదంపతులిద్దరూ తమప్రాణము పరిపంచాలలో చిత్రించుకొని, ఆనందపరవశులైనారు.

స మా ప్త ము.